క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి పూజలు



కొత్తకోట రూరల్: మండలంలోని కనిమెట్టలో బొడ్రాళ్ల పునః ప్రతిష్ఠ చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం మూడో వార్షికోత్సవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ప్రధాన రోడ్ల వద్ద ప్రతిష్ఠించిన బొడ్రాళ్లకు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో జరుగుతున్న బొడ్రాళ్ల ప్రతిష్ఠ వార్షికోత్సవ వేడుకలను చేసేందుకు గ్రామస్తులతో పాటు బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులందరు గ్రామ శివారులో గల పోచమ్మ ఆలయంలో వర్షాలు బాగా కురువాలని, పంటలు మంచిగా పండాలని ప్రత్యేక పూజలు చేశారు.

ఒప్పందం ప్రకారం కూలి చెల్లించాలి



చిన్నచింతకుంట: కార్మికులకు ఒప్పందం ప్రకారం యాజమాన్యం కూలి చెల్లించాలని.. బీడీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం చిన్నచింతకుంటలో బీడీ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులు వెయ్యి బీడీలు చుడితే రూ. 235 చెల్లిస్తామని ఫ్యాక్టరీ యాజమాన్యం ఒప్పుకొందన్నారు. కొన్నిరోజుల క్రితం కార్మిక సంఘాలతో జరిగిన చర్చలలో ఒప్పందం కుదిరిందన్నారు. అందుకు అనుగుణంగా కూలి చెల్లించకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ఒప్పందం ప్రకారం కూలి ఇవ్వాలన్నారు.

అసంపూర్తిగా అదనపు తరగతి గదులు



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో 2012వ సంవత్సరంలో అదనపు గది నిర్మాణం కోసం రూ.2 లక్షలు, ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం ఆరేళ్ల కిందట రూ.30 లక్షలు, ముష్టిపల్లి ఉన్నత పాఠశాల, పెద్దచర్ల ఉన్నత పాఠశాల, కల్వకోల్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల కోసం ఒక్కొక్క పాఠశాలకు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.30లక్షల నిధులు మంజూరయ్యాయి. అయితే సంబంధిత కాంట్రాక్టర్లు పనులను ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. ఇటీవల జెడ్పీహెచ్ఎస్ లో అదనపు గదుల నిర్మాణాలను జిల్లా పరిషత్ సీఈఓ గోపాల్‌నాయక్ పరిశీలించారు. రూ.3 లక్షలు వెచ్చించి తలుపులు కిటికీలు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తే గదులు వినియోగించుకోవచ్చని వెంటనే పనులు ప్రారంభించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన గదులను వెంటనే పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారులకు ఎర్రమట్టి



శాంతినగర్: వడ్డేపల్లి పురపాలిక పరిధిలోని శాంతినగర్, వడ్డేపల్లిలోని గుంతలమయమైన రహదారులను ఎర్రమట్టి వేసి చదును చేసే పనిలో మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారు. జేసీబీ, ట్రాక్టర్లతో ఎర్రమట్టిని తరలించి రోడ్లపై వర్షపునీరు, మురుగు నిల్వ ఉండే ప్రాంతాల్లో వేసి చదును చేస్తున్నారు. దీంతో వాహనదారులకు, పట్టణ ప్రజలకు కొంతవరకు రహదారి సమస్యలు తీరనున్నాయి. గుంతలను పూడ్చే పనులను మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డుల్లో చేపట్టి వర్షపునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టి సౌకర్యం కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నాణ్యతతో రోడ్డు నిర్మించాలి

కోయిల్‌కొండ: మండలంలోని లింగుపల్లిదారి నుంచి చన్మన్‌పల్లి వరకు బీటీ, సీసీరోడ్డు నిర్మాణం నాణ్యతతో చేయాలని కోరుతున్నారు. కాగా ఎస్‌డీఎఫ్ నిధులు రూ.1.35 కోట్లతో 1.8 కిలోమీటర్ల మేర ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. ఈమేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్‌కన్వీనర్ రవినాయక్, తదితరులు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడారు. రోడ్డు నిర్మాణంతో ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.



ఖిల్లాఘనపురంలో..



మదనాపురంలో..



కల్వరాలలో..

త్యాగానికి ప్రతీక బక్రీద్

అమరచింత: త్యాగానికి నిదర్శనంగా బక్రీద్ పర్వదినాన్ని నిర్వహిస్తామని మౌలాన అల్తాఫ్ బేగ్ వెల్లడించారు. బక్రీద్ పండగను పురస్కరించుకుని పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనలను చేశారు. ఈసందర్భంగా మౌలాన అల్తాఫ్ బేగ్ దివ్య ఖురాన్‌లో లిఖించబడిన సూక్తులను చదివి వినిపించారు. ఇబ్రహీం ప్రవక్త ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి తీసుకెళ్లే సాంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లిం త్యాగాల పండుగ బక్రీద్‌ను చేసుకుంటారన్నారు. ప్రతి ముస్లిం నిత్యం ఐదు పర్యాయాలు నమాజు చేయాలని సూచించారు. జీవిత కాలంలో ఒకసారైన హజ్‌యాత్ర చేయడంతో పాటు సంపాదించిన ధనంలో పదో వాటాను నిరుపేదల కోసం ఖర్చు చేయాలని కోరారు. త్యాగానికి ప్రతీకగా నిర్వహించే పండుగ రోజు పొటేళ్లను బలిచ్చి ప్రవక్త బోధనలను అనుకరించాలన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

పట్టణంలోని ఈద్గా వద్ద పవిత్ర నమాజులో పాల్గొన్న ముస్లింలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈద్‌ముబారక్ చెప్పారు. ఈద్గా వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే మత పెద్దలను కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలే కాకుండా ప్రపంచంలోని ప్రజలు, జీవరాశులు సుఖఃసంతోషాలతో ఉండాలని అల్లాకు ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పోసిరిగారి విష్ణు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బక్రీద్ (ఈద్–ఉల్–జుహా) వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని



అమరచింతలో ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ముస్లింలు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు రేమద్దుల, తెల్లరాళ్లపల్లి, బుసిరెడ్డిపల్లి, చింతకుంట, శాగాపూర్ గ్రామాల్లో మజీదుల వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు ముస్లింలకు శుభకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఈద్గా వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెబ్బేరు రూరల్: బక్రీద్ పండుగ సందర్భంగా శ్రీరంగాపురం, పెబ్బేరు, వనపర్తి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, యువకులు జామా మసీద్ వద్ద నమాజ్ అనంతరం ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, ఎంపీపీ గాయత్రి పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, దివ్యాంగుల జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు గంజాయి రమేష్ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ఖిల్లాఘనపురం, మామిడిమాడ, సోళీపురం తదితర గ్రామాల్లో ముస్లింలు ఉదయం ఈద్గాల దగ్గర ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ల సెల్ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌గౌడు, మత్స్యకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్, అజీమ్, రహీం, కమాల్‌పాష, ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు.



పెబ్బేరు పట్టణ కేంద్రంలో..

కొత్తకోట రూరల్: త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని ముస్లింలు పట్టణశివారులో గల ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఐ రాంబాబు, ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రశాంత్, బోయేజ్, మేస్త్రీ శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సంద వెంకటేష్, సాయిలుయాదవ్, మహేష్, రాములు, నవీన్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

మదనాపురం: మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకొల్లు, రామన్‌పాడు, కొన్నూరు, గోపన్‌పేట, తదితర గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పర్వదినం సందర్భంగా సోమవారం ఈద్గా వద్ద ప్రార్థనలు చేసారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, అబ్దుల్ రహీం, గౌసుద్దీన్ సుల్తాన్, షాన్వాజ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంతో కల్వరాల, వీపనగండ్ల, తూంకుంట తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మస్‌జీదుల వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్దార్, గఫార్, అమీర్, ఖాజా, రజాక్, రుక్‌నుద్దీన్, మైనుద్దీన్, అక్బర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: మండలంలోని గ్రామాల్లో ముస్లింలు ఈద్ ఉల్ అద్‌హ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జామియా మసీదు, సయ్యదీయ మస్‌జిద్, మదర్సామస్‌జిద్, మస్‌జిదేనూర్, ఈద్గామస్‌జిద్‌ల నుంచి ముస్లింలు ఈద్గాకు ర్యాలీగా వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. త్యాగాలకు ప్రతీక ఈదుల్ అద్‌హా(బక్రీద్) అని మౌలానా ముక్తదీర్ ప్రపంచ శాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్రగీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ నాగరాజుగౌడ్ ఈద్గా వద్దకు చేరుకుని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రముఖుల శుభాకాంక్షలు

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సీతాదయాకర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణమ్మ, ఎంపీపీ బంగారు శ్రీను, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ సుజాత, విండో అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు చెన్నయ్య, అశ్విన్‌కుమార్, మహేశ్వరి, పోషన్న, యాదమ్మ, నాగలక్ష్మి, మండ్లరామకృష్ణ, తబస్సుంమోసిన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



మామిడిమాడలో..



కొత్తకోటలో..



పాన్‌గల్ ఈద్గా వద్ద..



శ్రీరంగాపురంలో..



ఆత్మకూర్‌లో మౌలానా ముక్తదీర్

రోడ్డుపై గుంత.. పట్టించుకోని అధికారులు

కొత్తకోట రూరల్: పట్టణంలో రెండు రోడ్లను కలిపేందుకు వేసిన కప్పు కుంగిపోవడంతో గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. పట్టణంలోని నడి వీధిలో ఎప్పుడు రద్దీగా ఉండే చోటు, రెండు సినిమా థియేటర్లకు, కాలనీ వాసులు నిత్యం రాకపోకలు సాగించాల్సిందే. ఇలా రోడ్డుపై రోజు వందలాది మంది, బైక్‌లు తిరిగే దారి మధ్యలో పెద్ద రంధ్రం పడినా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో వారి పనితీరుపై పలు విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేసే అధికారులు.. ప్రమాదం అని తెలిసి ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాన్ని గుర్తిస్తూ కొందరు గుంతలో పాత ఇనుప బోర్డులను, ఇతర వస్తువులను ఉంచుతున్నారు. ఆదమరిచి ఎవరైనా బైక్‌ను నడిపితే ప్రమాదం బారిన పడక తప్పదని పలువురు వాపోతున్నారు. పట్టణంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు లేక పలు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పాలకవర్గం పట్టించుకోవడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా మున్సిపాల్ అధికారులు స్పందించి పట్టణంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని వాహనదారులు, కాలనీవాసులు కోరుతున్నారు.



పరమేశ్వరి థియేటర్ సమీపంలో ప్రధాన రోడ్డుపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతపై ఇనుప బోర్డు

యువతకు ఉపాధి కల్పించాలి

కోడేరు: నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో కాగిత పరిశ్రమ, సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనువుగా ఉందన్నారు. సహజ వనరులు ఉన్నాయని ప్రభుత్వాలు పరిశ్రమలు నెలకొల్పేందుక చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నరసింహ, వెంకటమ్మ, రాజేష్, రవి,రాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పర్వతాలు

నులి పురుగులు నివారించాలి

వీపనగండ్ల: నులిపురుగుల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని మండల వైద్యాధికారి రాజశేఖర్ అన్నారు. గురువారం నిర్వహించనున్న నులిపురుగుల నివారణ కార్యక్రమంలో ఏడాది నుంచి 19 ఏళ్ల వయస్సున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను విధిగా వేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు



ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివునికి వివిధ అభిషేకాలు చేశారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు బీచుపల్లికి చేరుకొని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధ్వజస్తంభం ముందు కొబ్బరికాయలు కొట్టి శివునికి పంచామృత అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

పెట్టుబడి సాయం వెంటనే అందించాలి



మాట్లాడుతున్న రమేష్

పాన్‌గల్: రైతులకు పెట్టుబడి సాయం వెంటనే అందించి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, గోపాలకృష్ణ, శ్రీరామ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో వారు విలేకరులతో మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, ఎన్నికల హామీ ప్రకారం ఎకరాకు రూ.7,500 రైతుల ఖాతాల్లో జమ చేసి సాగుకు సాయం చేయాలని కోరారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ కాకపోవడంతో రుణాలు పొందిన రైతులకు బ్యాంకులు నూతన రుణాలు ఇవ్వడం లేదన్నారు. దీంతో పెట్టుబడుల కోసం ప్రైవేటు వ్యక్తుల వద్ద వడ్డీలకు తెచ్చుకునే పరిస్థితి నెలకొందన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి ప్రభుత్వం సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను 50 శాతం సబ్సిడీపై అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దంగు కుర్మయ్య, కాకంబాలస్వామి, పెంటయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశాలలో 1994–95 సంవత్సరంలో 10వ తరగతి చదివిన బ్రహ్మానందరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. తమతో పాటు చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి తమ వంతు సాయంగా మిత్రులు పోగు చేసిన రూ.58 వేలు నగదును బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. మిత్రుడి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా, పిల్లల చదువుకు తమ వంతు ఆర్థిక తోడ్పాటు అందిస్తామని స్నేహితుడి కుటుంబ సభ్యులకు మిత్ర బృందం భరోసా ఇచ్చారు. అధిక మొత్తంలో ఆర్థిక సహాయం అందించిన సీఐ నర్సింహ, సీపీఓ సురేందర్, లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులుకు మిత్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మిత్ర బృందం హన్మంతురెడ్డి, జ్యువెల్లర్ షాపు యజమాని నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య, విష్ణు, యాదగిరి పాల్గొన్నారు.



కేతేపల్లిలో స్నేహితుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న మిత్ర బృందం

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని హమాలి రామచంద్రయ్య ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి సోమవారం గ్రామంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుమ్మరి గోవిందు, రామచంద్రయ్య, రాములు, గంగాధర్ యాదవ్, మద్దిలేటి, శ్రీను, రమేష్, బహుజన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ

- ఇళ్ల మధ్యలోనే పేరుకుపోతున్న మురుగు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు

పెబ్బేరు రూరల్: గ్రామాల్లో మురుగు సమస్య ప్రజలను పట్టిపీడిస్తోంది. ఏళ్లుగా ఇళ్ల మధ్యనే మురుగు నీలిచి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల్లో ప్రతి సవంత్సరం డ్రెయినేజీల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు పెడుతున్నా.. నిర్వహన సరిగా లేకపోవడంతో మురుగు గ్రామాల వీధుల్లోనే దర్శనమిస్తోంది. పలు సందర్భాల్లో గ్రామాల్లో పర్యటించిన అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజలు డ్రెయినేజీల గురించి నిలదీస్తున్నారు. దీంతో అధికారులు స్పందించి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వెళ్లిపోతున్నారు. కానీ తర్వాత పట్టించుకున్న దాఖలాలు ఉండడం లేదు. దీంతో ఏళ్ల తరబడి ప్రజలు దుర్వాసనతో పాటు దోమల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటూ రోగాల బారిన పడుతున్నారు. మండలంలోని అయ్యవారిపల్లి, సూగూరు, రంగాపురంతో పాటు పలు గ్రామాల్లో వీధుల్లో రోడ్లపై మురుగు పారుతుండంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. వానాకాలం సీజన్ కావడంతో దోమల బెడద ఎక్కువతుందని ఆ కాలనీల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి గ్రామాల్లో మురుగు కాల్వల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



రంగాపురంలో రోడ్డు పక్కల నిలిచిన మురుగు

దుర్వాసనతో ఇబ్బందులు

గ్రామంలోని పలు వీధుల్లో మురుగు కాల్వలు సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల మధ్యలో మురుగు రోడ్లపై పారుతూ దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– ధర్మ, సూగూరు

అధికారులు స్పందించాలి

గ్రామంలోని హైవే పక్కన ఉన్న యాదవ కాలనీలో సీసీ రోడ్లు, సైడ్‌కాల్వలు లేకపోవడంతో మురుగు రోడ్డుపై పారుతుండడంతో పాదాచారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మురుగు కాల్వలు, సీసీ రహదారులు నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

– భగవంతుయాదవ్, బీజేపీ నాయకులు, రంగాపురం

దుమ్ము రేగుతోంది..!

అడ్డాకుల: మూసాపేట మండలం వేముల గ్రామంలో అసంపూర్తి బీటీరోడ్డు నిర్మాణం మూలంగా దుమ్ము రేగుతోంది. రోడ్డుపై కంకర వేసి వదిలేయడంతో వాహనాలు వెళ్లినప్పుడు దుమ్ముతో స్థానికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆరేడు ఏళ్లుగా రోడ్డు పనులు పూర్తి కావడం లేదు. 44వ నంబర్ జాతీయ రహదారి నుంచి వేముల గ్రామంలోని వాటర్ ట్యాంకు వరకు బీటీరోడ్డు వేశారు. వాటర్ ట్యాంక్ నుంచి పనులను పూర్తి చేయకపోవడంతో సుమారు అర కిలోమీటర్ దూరం వరకు గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాస గృహాల్లో ఉండే వారు నిత్యం దుమ్ముతో సహవాసం చేస్తున్నారు. వాహనాలు వెళితే చాలు దుమ్ము ఇళ్లల్లోకి వస్తోంది. దుమ్ముతో శ్వాసకోస వ్యాధులకు గురవుతున్నట్లు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చొరవ తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



అసంపూర్తిగా వదిలేసిన బీటీరోడ్డు పనులు

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

గట్టు: కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సామాజిక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మారెన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సామాజిక శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మారెన్న మాట్లాడుతూ ఈ నెల 27, 28 తేదీల్లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను వాల్మీకి కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు బజారన్న, భీమన్న, తాయన్న, రెడ్డప్ప, దావీదు, రవి తదితరులు పాల్గొన్నారు.